**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది: 15 ఆగష్టు, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : మత ప్రాతిపదికపై షెడ్యూలు కులాల వివరాలు సేకరించడం ఆపాలని కోరుతూ...**

**ఆర్యా,**

జాతీయ ఎస్సీ కమీషన్ మెమో నెం. 1480/192/CV/SWD Date: 10.08.2021 అనుసరించి ప్రతి గ్రామంలో షెడ్యూలు కులాలకు సంబంధించినవారి వ్యక్తిగత మత విశ్వాసాలను సేకరించాలని (రాష్ట్ర ప్రభుత్వం మెమో నెం. RC No.B2/56/2021 Date:07.08.2021) ద్వారా ఆదేశాలు ఇచ్చింది. జిల్లా అధికారులకు సాంఘిక సంక్షేమ శాఖ పంపిన ఈ మెమో తీవ్ర అభ్యంతరకరమైంది. దీనివల్ల మత ప్రాతిపదికపై దళితుల్లో చీలికలు వస్తాయి. కొన్ని శక్తులు. మత మార్పిడి పేరుతో విద్వేశాలు రెచ్చగొట్టడానికి తోడ్పడుతుంది. మత విశ్వాసాలు, భక్తి వ్యక్తిగత అంశాలు దీనిని సంక్షేమంతో ముడిపెట్టి విభజించడం సరిగాదు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ఇలాంటి సర్వేను రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం పెట్టాలని కోరుతున్నాం. లౌకికభావాలకు కట్టుబడిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకత్వంలోని మీ ప్రభుత్వం దీన్ని చేపట్టడం మరీ అన్యాయం. కాబట్టి తక్షణం ఈ మెమోను ఉపసంహరించుకొని దళితులకు ఇప్పటి వరకు ఉన్న సంక్షేమ పథకాలన్నీ యధావిధిగా కొనసాగించాలని, మత విశ్వాసాల పేరుతో వివక్షత పాటించకూడదని విజ్ఞప్తి చేస్తున్నాం. దురుద్దేశంతో పంపిన ఈ మెమోను ఉపసంహరించుకునే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి